


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
19వ వసంతంలోకి ...
రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్
సోమవారం 17 నవంబర్ 2025 : పేజీలు 8


# పరువు హత్యపై అట్టుడికిన షాద్‌నగర్

- జాతీయ రహదారిపై దళిత సంఘాల ఆందోళన
- దళితులు ప్రేమిస్తే తప్పా...
- బాధిత కుటుంబానికి కోటి ఎక్స్ గ్రేషియా, ఉద్యోగం డిమాండ్



ప్రేమించి పెళ్లి చేసుకున్న చంద్రశేఖర్-భవానిలు




షాద్‌నగర్ జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న దళిత సంఘాలు

**షాద్‌నగర్,మేజర్‌న్యూస్ (నవంబర్ 16):** దళితుడు ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్నాడనే కక్ష్యతో అతని అన్నను దారుణంగా హత్య చేసిన ఉదంతంలో దళిత సంఘాలు బగ్గుమన్నాయి. ఆదివారం ప్రతికల్లో వచ్చిన వార్తల ద్వారా సమాచారం తెలుసుకున్న దళిత సంఘాలన్నీ ఒక్కొక్కటిగా ఫరూఖ్‌నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామానికి వెళ్లి దారుణానికి దారి తీసిన పరిస్థితులను తెలుసుకుని బాధిత

మిగతా 2లో



హత్యకు గురైన రాజశేఖర్(ఫైల్‌ఫోటో)

## రోడ్లపై కుప్పలు..

- వాహనదారులకు తిప్పలు!
- దారి పొడవునా ధాన్యం
- కల్లాలు లేక రోడ్లపైనే ధాన్యం రాశులు
- అధికారుల ఆదేశాలు పట్టింపు లేని రైతులు

2లో



రోడ్డు మీద ఆరబెట్టిన ధాన్యం రాశులు

## ఫ్యూచర్ సిటీలో రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

- ఏర్పాట్లను పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

2లో





## గోల్డ్‌డ్రాప్ ఆయిల్ లారీ బోల్తా...

- మట్టి పాలైన వంట నూనె
- ప్రాణాలతో బయటపడ్డ లారీ డ్రైవర్

2లో

# ఫ్యూచర్ సిటీలో రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

**కందుకూరు,మేజర్‌న్యూస్(నవంబర్ 16):** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 పేరిట డిసెంబర్ 8,9 రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సదస్సు ఏర్పాట్లను ఆదివారం డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క పనులను పరిశీలించారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్కాన్‌పేట్ రెవెన్యూ పరిధిలోని ఫ్యూచర్ సిటీలో సదస్సును నిర్వహించనున్నారు. సుమారు వంద ఎకరాలలో నిర్వహించే సమ్మిట్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుంది.దేశ, విదేశాల ప్రతినిధులు,దిగ్గజ పారిశ్రాక వేత్తలు హజరు అయ్యే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం అన్ని మంత్రిత్వ శాఖల సమన్వయంతో ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి.స్థల వివరాలను అడిగి తెలుసుకుని పనులను పటిష్టంగా ఏర్పాటు చేయాలని భట్టివిక్రమార్క అధికారులను ఆదేశాంచారు.కార్యక్రమంలో ఫ్యూచర్‌సిటీ డెవలప్ మెంట్ అథారిటీ కమీషనర్ శశాంక, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, తాహసీల్దార్ గోపాల్, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పరువు హత్యపై అట్టుడికిన షాద్ నగర్



దళిత సంఘాల నాయకులు నచ్చజెప్పుతున్న ఏసీపీ లక్ష్మీనారాయణ

**మొదటిపేజీ తరువాయి...**

కుటుంబానికి సంఘాల నాయకులు ధైర్యం చెప్పారు. అనంతరం షాద్‌నగర్ మఖ్యకూడలీ లో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. రాజశేఖర్ హత్య కుల దురఅహంకారంతోనే చేశారని, స్వాతంత్రం వచ్చి ఇన్నేలయినా దళితుల పట్ల దాడులు తగ్గలేదని దళిత సంఘాల నాయకులు వాపోయారు. దళిత వర్గానికి చెందిన చంద్రశేఖర్ అదే గ్రామానికి చెందిన యాదవ సామాజిక వర్గానికి చెందిన అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకుంటే అతని అన్నను కిరాతకంగా చంపడం అగ్ర కుల దరఅహంకారమేనని సంఘాల నాయకులు మండిపడ్డారు. ఈ హత్యకు పాల్పడ్డ పాత్రధారులతో పాటు సూత్రధారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా భాధిత దళిత కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేసియాతో పాటు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టణ ముఖ్యకూడలిలో పెద్ద ఎత్తున దళిత సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన మెరుపు ధర్నా కారణంగా జాతీయ రహాదారి స్థంభించింది. దీంతో స్థానిక ఏసీపీ లక్ష్మీనారాయణ తమ సిబ్బందితో అక్కడకు చేరుకుని నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు, హత్య కేసు నమోదు చేయడంతో పాటు దోషులను ఎవ్వరిని కూడ వదిలిపెట్టమని సంఘాల నాయకులకు హామి ఇవ్వడంతో ధర్నాను తాత్కాలికంగా విరమించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ, జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నర్సింహా, ఎంఎస్‌ఎఫ్ జిల్లా నాయకులు ఎర్రోళ్ల సురేష్ మాదిగ, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు జాంగారి రవి, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు, కుల నిర్మూలన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ వహీద్, ఆలిండియా సమతా పార్టీ అధ్యక్షుడు దానక్క సంఘమేశ్వర్, కేవీపీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్, కుల నిర్మూలన సంఘం ఎక్స్‌క్యూటివ్ కార్యదర్శి చింతపల్లి ప్రభాకర్, సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.రాజు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్, తెలంగాణ పంచాయితీరాజ్ ఛాంబర్ ప్రధాన కార్యదర్శి బాదేపల్లి సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై కుప్పలు..



దాద్‌పల్లి గ్రామంలో రోడ్డుపై ఆరబెట్టిన దాన్యం

**మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 16) :** రైతులు కోసిన వరి ధాన్యం కల్లాలు లేకపోవ డంతో రోడ్లపై ఆరబెడుతున్నారు. దీంతో వాహనదారులకు, ప్రయాణికులకు తిప్పలు తప్పడం లేదు. రోడ్లపైన ధాన్యం రాశులు ఉండడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కల్లాల ఏర్పాటుకు ముందుకు రాని రైతులు...**

గ్రామాల్లో రైతులు ధాన్యం ఆరబెట్టేందుకు ప్రభుత్వం ప్రతి గ్రామంలో రైతు కల్లాల కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ప్రత్యే క స్థలాన్ని కేటాయించాలని రైతులు కోరుతు న్నారు. గత ప్రభుత్వంలో ఉపాధి హామీ పథక ంలో రైతులు కల్లాలు నిర్మాణం కోసం నిధులను విడుదల చేశారు. కొంత మంది రైతుల పంట పొలాల వద్ద లక్ష రూపాయల వ్యయంతో కల్లాల నిర్మాణం చేపట్టుకున్నారు. ప్రతి రైతు కల్లం నిర్మాణం చేసుకునే విధంగా ప్రభుత్వం క్షేత్రస్థాయిలో రైతులకు అవగా ాన కల్పించాలి. రోడ్డుపై ధాన్యం ఉండడం తో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయబ్రాంతులకు గురవుతున్నారు. ఏదేమన్నప్పటికి ప్రమాదాల నుంచి కాపాడి రైతులకు అవగాహన కల్పించాలని పలువురు కోరుతున్నారు.

# గోల్డ్‌డ్రాప్ ఆయిల్ లారీ బోల్తా...



**వికారాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 16):** అనంతగిరి గుట్ట నంది ఘాట్ వద్ద గోల్డ్ డ్రాప్ ఆయిల్ లోడ్‌తో వెళ్తున్న లారీ బోల్డా పడింది. ఆదివారం మద్యాహ్నం సమయంలో హైదరాబాద్ నుండి తాండూరుకు వెళ్తున్న లారీ అనంతగిరి గుట్టపై బ్రేక్‌లు ఫేయిల్ కావడంతో అదుపు తప్పి బోల్తా పడింది. ఆదివారం సెలవు దినం కావడంతో అనంతగిరికి పెద్ద ఎత్తున పర్యాటకులు వచారు. ఈ లారీ ప్రమాదావశత్తు పర్యాటకులు వాహనాలను పార్క్ చేసే స్థలంలో బోల్తా పడి ఉంటే చాలా పెద్ద ప్రమాదమే జరిగేది. కాని నూతనంగా నిర్మించిన అనంతగిరి ఈకో టూరిజం కమాన్ వద్దనే బోల్తా పడడంతో ఎలాంటి ప్రణనష్టం జరగలేదు. అయితే ప్రమాదం లారీ ముందు బాగం నుజ్జు నుజ్జు అయినప్పటికి లారీ డ్రైవర్‌కు ఎలాంటి ప్రమాదం జరగకపోగా స్వల్ప గాయాల కాగ ప్రణాలతో బయటపడ్డాడు. లారీలో ఉన్న గోల్డ్ డ్రాప్ ఆయిల్ డబ్బాలు, 5 లీటర్ల బాటిల్స్, 15 లీటర్ల టిన్‌లు ఉండగా అవి చెల్లా చెదురు అయ్యాయి. లారీలో ఉన్న నూనె డబ్బాలు కింద పడడంతో అవి పగిలి నేల పాలయ్యాయి. లారీలో ఉన్న డబ్బాలు సగానికిపైగా పగిలిపోయినట్లు తెలుస్తుంది. సంఘటన స్థలానికి ఫారెస్టు, వికారాబాద్ పోలీస్‌లు చేరుకొని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కింద పడిన నూనె డబ్బాలను ఎవ్వరు తీసుకెళ్లకుండా పోలీస్‌లు అరికట్టారు. సాయంత్రం వేరుకొక లారీలో కింది పడిన నూనె డబ్బాలను లోడ్ చేసి తాండూరుకు పంపించినట్లు స్థానికులు తెలిపారు. ఈ లారీ ప్రమాదానికి తాజాగా నిర్మించి కమాన్ ఒక పక్క కూలిపోయినట్లు తెలుస్తుంది.

# ప్రభుత్వ ఆరోగ్య సేవల్లో ఉద్యోగావకాశం

- **అర్హులైన అభ్యర్థులు తప్పక వినియోగించుకోవాలి : డాక్టర్ ఉమా గౌరి**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్, 16):** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ (NHM) పథకం క్రింద టీడీ ప్రోగ్రామ్‌లో సపోర్టింగ్ స్టాఫ్ (ఔట్‌సోర్సింగ్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యాధికారిణి డాక్టర్ సీ. ఉమా గౌరి తెలిపారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ వివరాలు వెల్లడించారు. జిల్లాలో మొత్తం 3 సపోర్టింగ్ స్టాఫ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, SSC ఉత్తీర్ణత తప్పనిసరి అర్హతగా పేర్కొన్నారు. ఎంపికైన వారికి నెలకు రూ. 10,400/- వేతనం అందజేయబ డుతుంది. ఈ నియామకాలకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా స్థానికులు మాత్రమే అర్హులు అని అధికారులు స్పష్టం చేశారు. దరఖాస్తు ఫారమ్‌ను అధికారిక వెబ్‌సైట్ https://medchal-malkajgiri.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దరఖాస్తుల సమర్పణ తేదీలు:నేడు 17,18.11.2025,ఉదయం 11:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు.పూర్తిగా నింపిన దరఖాస్తుతో పాటు అవసరమైన సర్టిఫికేట్ల జిరాక్స్ ప్రతులు, రూ.500/- డిమాండ్ డ్రాఫ్ట్ ను జతపరచి, DM&HO Office, F1, IDOC, అంతాయిపల్లి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో సమర్పించాలని అధికారుల సూచన. “అర్హులైన స్థానిక యువత ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలి. ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థలో సేవ చేయాలనుకునేవారికి ఇది మంచి అవకాశం” అని డాక్టర్ సీ. ఉమా గౌరి తెలిపారు.

# సౌత్ పంచవటి కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

- నూతన అధ్యక్షుడి గా సుబ్బారావు, ప్రధాన కార్యదర్శిగా దుర్గ ఎన్నిక - కార్యవర్గాన్ని సన్మానించిన మాజీ కార్పొరేటర్ సుభాష్ నాయక్







మేడిపల్లి ,మేజర్ న్యూస్ (నవంబర్ 16): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని సౌత్ పంచవటి కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. నూతన అధ్యక్షులుగా సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి దుర్గా, సలహాదారులు బండారి మల్లేష్ , నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు నటరాజ్, సుబ్బారావు, బాపి రెడ్డి, యాదగిరి గౌడ్, నాగరాజు, రమేష్, ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా 2వ డివిజన్ మాజీ కార్పొరేటర్ సుభాష్ నాయక్ నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలకతీతంగా కాలనీ అభివృద్ధి కోసం అందరిని కలుపుకొని కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ గోవింద్, కాలనీవాసులు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# ఎప్పుడైనా.. ఎక్కడైనా సేవకే ప్రాధాన్యం - సామల సందీప్ రెడ్డి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 16) : సమాజంలో ఎవరైనా కష్టాల్లో ఉన్నా వెంటనే స్పందించి చేయూత నిచ్చే బాధ్యత ప్రతి మనిషిదేనని బీఆర్ఎస్ యువ నాయకుడు, ఎస్వైఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సామల సందీప్ రెడ్డి అన్నారు. ఎప్పుడైనా%ూ%ఎక్కడైనా సేవకే ప్రాధాన్యం అన్న సిద్ధాంతంతో తమ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని వెంకటపురం గ్రామానికి చెందిన దేశం పెద్ద బాలరాజు మృతి చెందడంతో, అంత్యక్రియల నిమిత్తం బాధిత కుటుంబానికి ఆదివారం రూ.10,000 ఆర్థిక సహాయాన్ని ఎస్వైఆర్ ఫౌండేషన్ తరఫున అందజేశారు. ఈ సందర్భంగా సందీప్ రెడ్డి మాట్లాడుతూ బాధలో ఉన్న కుటుంబానికి సహాయం చేయడం మనిషితనానికి ప్రతీక అని అన్నారు. సమాజంలో ఇబ్బందుల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ సహాయం అందిం చేందుకు ఎస్వైఆర్ ఫౌండేషన్ కట్టుబడి ఉంది అని పేర్కొన్నారు. బాధలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడంలో తమ సంస్థ ఎల్లప్పుడూ ముం దుం టుందని స్పష్టం చేశారు. పేదలను అండగా నిలవ డంలో ఎప్పుడూ వెనుకడుగు ఉండదు అని తెలి పారు. అవసరమైన చోట, అవసరమైన సమ యంలో సహాయం అందించడం తమ సంస్థ లక్ష్యమని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తరిం చనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో స్థానిక నాయకులు, ఎస్వైఆర్ ఫౌండేషన్ సభ్యులు, టీం ఎస్ఎస్ఆర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొర్రెములలో ఘనంగా రుక్మిణి పాండురంగ స్వామి దేవాలయ 40వ వార్షికోత్సవం

## పట్టు వస్త్రాలు సమర్పించిన మున్సిపల్ కమిషనర్ నిత్యానంద్

ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 16) : పోచారం మున్సిపాలిటీ పరిధి కొర్రెముల గ్రామంలో ఆదివారం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి దేవాలయం 40వ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ కమిషనర్ నిత్యానంద్ వార్డు కార్యాలయం నుండి భక్తుల ఊరేగింపుతో పట్టు వస్త్రాలు, తలంబ్రాలు, బియ్యం, పుస్తె మెట్టెలు, పూజా సామాగ్రిని దేవాలయానికి తీసుకువెళ్లి స్వామివారికి సమర్పించారు. ఆలయ వీధులు సంప్రదాయ వాద్యాలతో, భక్తిపారవశ్యంతో సందడిగా మారాయి. కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి ఉపదేశీయులు, ఈశ్వర ఉపాసకులు శ్రీ వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో హోమం, కార్యహోమం, స్వామివారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం భక్తులకు సులోచన, నర్సింగ్‌రావు దంపతులు అన్నదానం ఏర్పాటు చేశారు. సోమవారం శ్రీ రామసహిత



సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో ఘట్‌కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు, కొర్రెముల మాజీ సర్పంచ్ ఓరుగంటి వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ ఓరుగంటి కవిత గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కందుల రాజు ముదిరాజ్, నాయకులు విశ్వనాథం, చిలుకూరు సత్యనారాయణ, మహేంద్ర చారి, విశ్వేంద్ర చారి, అమర్నాథ్, శ్రీనివాస్ రెడ్డి, నీరుడు శంకర్, శ్రీకాంత్, విశ్వేశ్వర్ రెడ్డి, పల్లె అయోధ్య, ప్రొద్దుటూరు శ్రీకాంత్, రాము, జి.శేఖర్, వెంకటేశం, లక్ష్మీనారాయణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కంకల్‌లో రోడ్ల మరమ్మతులు..





పూడూర్ మేజర్ న్యూస్ (నవంబర్ 16): స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో రోడ్లకు మరమ్మతులు చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరేశం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అంగడిచితంపల్లి గేటు నుంచి లాల్ పహాడ్ వరకు ఉన్న రోడ్డు గుంతలను పూడ్చి మరమ్మతులు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..చాలాకాలంగా రోడ్లన్నీ గుంతల మయంగా అధ్వానంగా మారాయని తెలిపారు.వాహనదారులు విద్యార్థులు రోడ్లపై ప్రయాణించాలంటే అనునిత్యం నరకంగా ఉండేదని గుర్తు చేశారు. ఈ రోడ్లపై ప్రయాణించే వాహనదారులు తరచు ప్రమాదాల గురవుతున్నారని అన్నారు ఇది గమనించిన స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి గుంతలను పూడ్చి రోడ్ల మరమ్మత్తులు చేపట్టారని తెలిపారు.ప్రజా సమస్యల తలకుండా రోడ్డు పనులు చేపట్టి గ్రామీణ ప్రాంత ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది కలగకుండా రోడ్డు మరమ్మతులు చేసి రోడ్లను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. అనునిత్యం ప్రజా సంక్షేమం కోసం ప్రజా సమస్యలపై పోరాటం చేసుకో సంక్షేమం అభివృద్ధి దిశగా పరిగి నియోజకవర్గాన్ని ముందుకు తీసుకుపోతున్నారని కొనియాడారు.

# అనుమానాస్పదంగా కార్మికుడి మృతి..!

- బిగ్ బాస్కెట్ వేర్‌హౌస్ బాత్రూం వద్ద శవం
- కంపెనీ గేట్ వద్ద ఆందోళనకు దిగిన కుటుంబ సభ్యులు





మేడ్చల్, మేజర్ న్యూస్, నవంబర్, 16): నల్ల పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ హద్దుల్లోని గుండ్ల పోచంపల్లి బిగ్ బాస్కెట్ వేర్‌హౌస్‌లో ఓ యువ కార్మికుడు అనుమానాస్పద స్థితిలో మృతిగా లభించాడు. మేడ్చల్ జిల్లా ఘనపూర్‌కు చెందిన బాబు (28) అక్కడ కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. ఆదివారం రాత్రి డ్యూటీకి వెళ్లిన బాబు, తెల్లవారుజామున వరకూ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. ఇదే సమయంలో వేర్‌హౌస్ బాత్రూంలో బాబు శవమై పడి ఉన్నాడన్న సమాచారం అందడంతో అతని తల్లి హుటాహుటిన అక్కడకు చేరుకుంది. కుమారుడు మృతి చెందడం చూసి ఆమె విలపించగా, ఆర్తనాదాలు అక్కడివారిని కలచివేశాయి.

మరణం అనుమానాస్పదంగా ఉందని, పూర్తి వివరాలు వెలుగు చూడాలని బాబు కుటుంబ సభ్యులు బిగ్ బాస్కెట్ కంపెనీ గేట్ ముందు కూర్చొని ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న క్లూస్ టీం, పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సాక్ష్యాధారాలను సేకరించి విచారణ ప్రారంభించారు.

మృతుడికి భార్య ఉంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నేతలు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 16): మాడ్గుల మండలం నర్సాయపల్లి గ్రామానికి చెందిన కడారి యాదమ్మ, వాసుదేవ్‌యాదవ్ దంపతుల కుమారుడు విజయ్‌కుమార్ యాదవ్ వివాహం అంజలితో ఆదివారం మధునాపూర్ గేట్ మొగుతాల యాదయ్య గార్డెన్స్, ఫంక్షన్ హాల్‌లో నిర్వహించగా ఈ కార్యక్రమానికి మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్ సి మాజీ చైర్మన్ భట్టు కిషన్ రెడ్డి, కె.పి దెవలపర్స్ అధినేత, మాడ్గుల మాజీ ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్, మాడ్గుల విజయ డైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్ రెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొర్రె ఓంప్రకాష్ రెడ్డి, నర్సాయపల్లి, వివిధ గ్రామాల నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నర్సాయపల్లి ఇందిరమ్మ కమిటి సభ్యులు కడారి నిరంజన్ యాదవ్, గ్రామ నాయకులు రెడ్డిరెడ్డి వెంకట్ రెడ్డి, కడారి ముత్యాలు, బైకని మల్లేష్, ముక్కెరి విష్ణు, కడారి జంగయ్య, కడారి గోవిందరాజు, ఏటెల్లి ముత్యాలు, కలకొండ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# భక్తులతో కిక్కిరిసిన బుగ్గ క్షేత్రం

- ఆదివారం సెలవు దినం కావడంతో 50వేల మంది స్వామి వారిని దర్శించుకున్న భక్తులు
- భక్తులతో కిక్కిరిసిపోయిన ఆలయ పరిసరాలు
- ఆలయాల్లో కార్తీక శోభ





మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 16) : మండలంలోని ఆరుట్ల గ్రామ సమీపంలో ఉన్న బుగ్గ రామలింగేశ్వర స్వామి క్షేత్రం భక్తులతో కిక్కిరిసిపోయింది. కార్తీక పౌర్ణమిలో చివరి ఆదివారం కావడంతో వివిధ జిల్లాల నుండి, దూర ప్రాంతాల నుండి 50 వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకోవడం కోసం భారీగా తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం భక్తజనంతో కిక్కిరిసింది. ఆలయ సమీపంలోని గుండంలో పవిత్ర స్నానం ఆచరించి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం కుటుంబ సమేతంగా సత్యనారాయణ వ్రతంతో పాటు, తులసికోట, శివలింగం వద్ద కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకొని, వనభోజనాలు చేశారు. జాతరకు వేలాదిగా వచ్చే వాహనాలతో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసులు పర్యవేక్షించారు. వైద్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జాతరలో పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా పారిశుద్ధ్య కార్మికులు ఎప్పటికప్పుడు పరిసరాలను శుభ్రం చేశారు. జాతరకు వచ్చే భక్తులకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కూడా కల్పించింది. రోజు రెండు బస్సులు, ఆదివారం సెలవు దినం, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండడంతో మరో రెండు



బస్సులు అదనంగా నడిపామని ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ వెంకటనర్సప్ప తెలిపారు.

# పేదలకు వరం ఇందిరమ్మ ఇండ్లు



కొందుర్గు, మేజర్‌న్యూస్(నవంబర్ 16): ఇందిరమ్మ ఇండ్లు పేదలకు వరంగా మారాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి మల్లేష్ గౌడ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పర్వతాపూర్‌లో ఇందిరమ్మ ఇంటి లబ్దిదారురాలు కాశ మంజుల ఇంటి నిర్మాణపు స్లాబ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని, లబ్దిదారులకు వెంట వెంటనే బిల్లులు సకాలంలో వారి బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు తమ ఇండ్లను త్వరగా నిర్మాణం చేసుకోవాలని కోరారు. తమ గ్రామంలోని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించి, వారి సొంతింటి కలను నిజం చేస్తున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి, జి నర్సింలు, టి రవికుమార్, గోపాల్ గౌడ్, డి మల్లేష్, కాశ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే, ఫుడ్ కమీషన్ చైర్మన్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (నవంబర్ 16): తలకొండపల్లి మండలం వెంకట్రావుపేట్ గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి డప్పు లక్ష్మీదేవి, రఘురాములు దంపతుల చిన్న కుమార్తె ప్రియాంక మహేష్‌ల వివాహం కందుకూరులోని చందుపట్ల దేవేందర్‌రెడ్డి ఫంక్షన్‌హాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, విద్యా కమిషన్ సభ్యుడు చారకొండ వెంకటేష్, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుల వెంకటేష్ గుప్త, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వస్పుల జంగయ్య, నియోజకవర్గంలోని వివిధ మండలాల,గ్రామాలకు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# అయ్యప్ప స్వామి నామస్మరణతో మార్మోగిన చేవెళ్ల

-ఘనంగా అయ్యప్ప దేవాలయం 18వ వార్షికోత్సవం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 16): స్వామియే శరణం అయ్యప్పా అంటూ చేవెళ్ల అయ్యప్ప స్వామి దేవాలయం అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. అయ్యప్ప స్వామి దేవాలయ 18వ వార్షికోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. గురుస్వామి కిరణ్‌మహేందర్‌రెడ్డి 18వ మహాపడి పూజ సన్నిదానంలో బ్రహ్మ శ్రీ పి.జి.మురళి సంబూతిరి, ఎం.ఎం. కృష్ణన్ గురుస్వామి కరకములచే అంగరంగ వైభవంగా జరిపారు. గణపతి, కుమార స్వామి విగ్రహాలకు ప్రత్యేక పూజలు జరిపి అయ్యప్ప స్వామి విగ్రహానికి పంచామృత అభిషేకం, కుంకుమ, చందన, పసుపు, భస్మాభిషేకాలను నిర్వహించి అయ్యప్పను కొలిచారు. గాయకులు ఈలాపాటి శ్రీనివాస్ భజన బృందంతో భక్తిగీతాలు ఆలపించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో గురుస్వాములు తిరుపతిరెడ్డి, మంగలి యాదగిరి, శ్రీనివాస్‌రెడ్డి, అల్లాడ భోజిరెడ్డి, దామోదర్‌యాదవ్, సుబుద్ధి, టేకులపల్లి శ్రీనివాస్, మున్నూర్ దామోదర్, వడ్ల హరి, శ్రీకాంత్‌రెడ్డి, తలారి యాదయ్య, మహిళలు, భక్తులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



# బొదునంపల్లిలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం

కేశంపేట, మేజర్‌న్యూస్ (నవంబర్ 16): కేశంపేట మండలం బొదునంపల్లిలో నూతనంగా నిర్మించతలపెట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ఆదివారం మాజీ ఉప సర్పంచ్ నీల లావణ్యపాండు, కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. గ్రామంలో 4 లక్షలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. నిధులను మంజూరు చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మంజూరికి కృషి చేసిన మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్‌లకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపుతూ పనులు ప్రారంభం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిప్పళ్ల శేఖర్, హరీందర్, గణేష్, ఎదిరె మహేష్, చాకలి మల్లేష్, కృష్ణయ్య, లక్ష్మయ్య, బాలరాజు, మహేష్, శ్రీను, విజయ్, ప్రదీప్, లింగయ్య, సత్తయ్యలు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



కేశంపేట, మేజర్‌న్యూస్ (నవంబర్ 16): కేశంపేట మండలం చింత కుంటపల్లిలో ఆదివారం అనారోగ్యంతో మృతి చెందిన బొల్లు మల్లమ్మ కుటుంబానికి మాజీ జడ్పిటిసి తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి రూ.5 వేలు అర్థిక సహాయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా అందజేశారు. కుటుంబసభ్యులకు నాయకులు సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షుడు అనెమోని మల్లేష్‌యాదవ్, నాయకులు ఆలుగడ్డ మల్లేష్‌యాదవ్, జంగయ్య, హరికృష్ణ, యాదయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్

**మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి**





ఘట్కేసర్, మేజర్ న్యూస్(నవంబర్, 16):అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ద్వారా దేశంలోని బడుగు, బలహీన, అణగారిన వర్గాలకు స్వేచ్ఛ, సమానత్వం హక్కులు లభిస్తున్నాయని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి అన్నారు. ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం ఘట్కేసర్ లోని అంబేద్కర్ విగ్రహానికి నిర్వహించే నిత్య పూలమాల కార్యక్రమంలో భాగంగా కొండల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొండల్ రెడ్డి మాట్లాడుతూ జీవించే హక్కుతో పాటు విద్య, వైద్యం, ఉపాధి, అస్తిత్వం, ఆత్మగౌరవాలు దక్కాయంటే అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ్ కుమార్, మేకల దాసు, పెద్దోళ్ళ రమేష్, బొడిగె శ్రీనివాస్ గౌడ్, కే. సుదర్శన్ రెడ్డి, దయాకర్ రెడ్డి, నాగరాజు చారి, నర్సింగరావు, వినయ్ రెడ్డి, బురాన్ తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలి



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 16) యువత స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. కుల్కచర్ల మండల కేంద్రంలోని ఆదివారం అమ్మ టీ మరియు టిఫిన్స్ హోటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా ఏదో ఒక రంగంలో స్థిరపడాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల నాయకుడు విష్ణు నాయక్, శంకర్, గోపాల్, నిల్య నాయక్, బాలు, హోటల్ నిర్వాహకుడు విశాల్ తదితరులు ఉన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

**- మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మల పల్లి నర్సిములు యాదవ్ - బొమ్మల పల్లి నర్సిములు యాదవ్ పై ప్రశంసలు కురిపించిన లబ్ధిదారులు**



శామీర్ పేట, మేజర్ న్యూస్ (నవంబర్16): అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్ అన్నారు. ఆదివారం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కేశవరం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్

బొమ్మలపల్లి నర్సిములు యాదవ్,స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సిములు యాదవ్ మాట్లాడుతూ,..కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల ఆకాంక్షలకు అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తుందని. ఈ పథకం ద్వారా లక్షలాది కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని, ఇక ముందు కూడా మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ కృషితో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు లింగమ్మ మాట్లాడుతూ,

మాది నిరుపేద కుటుంబం మాకు గత ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానని, 10 సంవత్సరాలు ఎదురు చూశామని , కానీ మా సొంతింటి కల నిజం కాలేదని, ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా అధికారంలోకి రావడం తో మేము రూ.5 లక్షల ఆర్థిక సాయంతో సొంతింటి కల సాకరమైందని, దానికి సహకారం అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మేడ్చల్ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, ముఖ్యంగా మా స్థానిక నాయకుడు మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సిములు యాదవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోఇందిరమ్మ కమిటీ సభ్యులు రామస్వామి, మల్లేష్ యాదవ్, మహమ్మద్ యూసుఫ్, స్థానిక నాయకులు మల్లేష్ యాదవ్, ఏలూరి కొమురయ్య, బీఆర్ఎస్ నాయకులు చిత్తారీ, శ్రీనివాస్ రెడ్డి, వీరాస్వామి, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# సమాజంలో పాత్రికేయుల పాత్ర కీలకం



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 16) సమా జంలో పాత్రి కేయుల పాత్ర కీలకమని మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజ నేయులు ముది రాజ్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్య దర్శి గోపాల్ నాయక్ పేర్కొ న్నారు. జాతీయ పత్రికా దినో త్సవం పురస్కరిం చుకొని ఇటీవల టీయుడబ్ల్యుజె ఐజేయు యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా నియమితులైన కుల్కచర్ల రిపోర్టర్ శివకుమార్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. 33 సంవత్సరాలుగా పత్రిక రంగానికి శివకుమార్ సేవాలందించి రాజకీయాలకు అతీతంగా పెరుపొందారని , యూనియన్ గుర్తించి జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎంపిక చేయడం అభినందనీయమన్నారు.

# కీసరగుట్టలో గవరల కార్తీక వనభోజనం సందడి





**- బీసీ హెూదా కోసం ఐక్యత అవసరం - నాయకుల పిలుపు**

కీసర, మేజర్ న్యూస్(నవంబర్, 16):కీసరగుట్టలో శ్రీ గౌరి గవర సేవా సంఘం (తిరుమలగిరి%-%హైదరాబాద్) ఆధ్వర్యంలో 35వ కార్తీక వన సమారాధన ఆదివారం ఘనంగా జరిగింది. జంట నగరాలు, భద్రాచలం, నాగార్జునసాగర్, అనకాపల్లి, విశాఖపట్నం వంటి ప్రాంతాల నుంచి దాదాపు 2 వేల మంది గవరలు హాజరై కార్యక్రమాన్ని సందడిగా మార్చారు. పాటలు, వినోద ఆటలు, కోలాటం, నృత్యాలు, తాడు లాగుడు వంటి సాంప్రదాయ కార్యక్రమాలు పాల్గొన్న వారిని ఆకట్టుకున్నాయి.

ఈ వేడుకలో ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పీల గోవింద సత్యనారాయణ 2026 సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గవరల సాంప్రదాయం, ఐక్యత, సమాజ అభివృద్ధి పట్ల సంఘం చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.

ఈ కార్యక్రమంలో మాట్లాడిన నల్ల సురేంద్ర (ఛైర్మన్), మల్ల తులసి రాంబాబు (పశ్చిమ గోదావరి జిల్లా గవర సంఘం అధ్యక్షుడు), కంద్రేగుల ప్రవీణ్ (సినీ దర్శకుడు) 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం గవరలకు బీసీ హెూదా తొలగించడం అన్యాయమని తీవ్రంగా ఖండించారు. గవరలను తెలంగాణ బీసీ జాబితాలో తిరిగి చేర్చేందుకు సమాజం అంతా ఒకే మాటతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గవరల బీసీ హెూదా అంశంపై సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసు వివరాలను రిటైర్డ్ ఐజీ కె. వెంకటేశ్వరరావు పాల్గొన్న వారికి వివరించారు. కేసు పురోగతి, న్యాయపరమైన అంశాలపై స్పష్టతనిచ్చారు.

గవరల సమస్యను ప్రభుత్వం స్థాయిలో తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని ముఖ్య అతిథి శ్రీ పీల గోవింద సత్యనారాయణ హామీ ఇచ్చారు. గవరలకు న్యాయపరంగా, రాజకీయపరంగా పూర్తి మద్దతు అందిస్తానని స్పష్టం చేశారు.

# ఘనంగా కామాక్షి బ్రాహ్మణ సంఘ కార్తీక వన సమారాధన

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : నిజాంపేట్ కామాక్షి బ్రాహ్మణ సంఘం కార్తీక వన సమారాధన కార్యక్రమం నిజాంపేట రోడ్డులోని శ్రీనివాసనగర్‌లో ఆదివారం ఘనంగా జరిగింది. తొలుత గణపతి పూజ, పుణ్యాహవాచనం, అభిశేకాలను వేద పండితులు వేదోక్తంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షులు ఎన్‌వీఎల్ నర్సింహారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామివక వేత గర్నిపూడి రాధాకృష్ణ మూర్తి, సినీ ప్రముఖులు సుబ్బరాయశర్మ, అలూరు గాయత్రీ, ఇతర ప్రముఖులు వారణాసి రమావివేకానంద, పార్వతి పారుపూడి , డాక్టర్ పోదూరి శ్రీనివాస్రావు, డాక్టర్ మారేపల్లి భువనేశ్వరిలు పాల్గొని ప్రసంగించారు. సనాతన ధర్మాలను, సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉన్నదన్నారు. రోజువారీ ఆచార సంప్రదాయాలను పాటిస్తూ భావితరాలకు అందించాలని వారు పిలుపునిచ్చారు.

# కాపాడవలసిన వారే కబ్జా చేస్తే ఎవరికి చెప్పుకోవాలి?

- మూసీ నదిలో మట్టి కుప్పలు బండరాలు వేసి నదినే పూడ్చి వేస్తున్న ఆర్మీ అధికారులు
- మూసీ నదిలో మట్టి పోస్తే తమ ప్రాంతం పూర్తిగా మునిగిపోతుందని ఆందోళన చెందుతున్న పరీవాహక ప్రాంత ప్రజలు







గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 16)ఒక ప్రక్క రాష్ట్ర ప్రభుత్వం మూసి ప్రక్షాళన పేరిట మూసి పరివాహ ప్రాంతాలలోని నివాసాలలో తొలగిస్తుంటే! మరో ప్రక్క ఆర్మీ అధికారులు మూసీ నదిలో మట్టి కుప్పలు పోసి కబ్జా చేస్తున్నారు.గండిపేట్ నుండి బాపు ఘాట్ వరకు మూసి నది సుందరీకరణ పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతున్న తరుణంలో. అభివృద్ధి పనులకు విరుద్ధంగా గండిపేట్ మండల పరిధిలోని మంచిరేవుల నుండి హైదర్ షాకోట్ వరకు రక్షణ శాఖ ఆధీనంలో ఉన్న మూసి పరివాహక ప్రాంతాన్ని. ఆర్మీ అధికారులు వందలాది లారీల మట్టి దండరాలతో మూసీ నదిని పూడ్చి వేస్తున్నారు. దీని కారణంగా మూసీ నది విస్తీర్ణం తగ్గిపోవడంతో . మూసీ నది అటు ప్రక్క పరివాహక ప్రాంతంలో నది లో ప్రవహించే నీరు ఇళ్లల్లోకి చేరుతుంది. పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు ఆర్మీ అధికారులు చేస్తున్న పనికి ఆందోళన చెందుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మూసీ నది లో అక్రమంగా మట్టిబండలు వేయడం వలన సహజ ప్రవాహానికి ప్రమాదం వాటిల్లుతుందన్నారు. మునినదిలో భారీ బండారాలు ఎర్రమట్టి నిర్మాణ వ్యర్థాలను వందల కొద్ది లారీలతో వేస్తున్నారని తెలిపారు. దీని కారణంగా పరివాహక ప్రాంతాల్లోకి వరద ముప్పు పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ నది సహజ సిద్ధమైన ప్రవాహానికి ముప్పు వాటిల్లనున్నతన్ని హెచ్చరించారు. సమాజంలో ఎవరైనా సరే పర్యావరణ చట్టాలు. ఇరిగేషన్ నిబంధనలు లోబడే కార్యక్రమాలు చేపట్టాలని. ముఖ్యంగా నదులను జలాశయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని ఉద్ఘాటించారు. కానీ వాటికి విరుద్ధంగా సైనిక అధికారులు వ్యవహరించడం సరైనది కాదని సూచించారు.త్వరలోనే మూసి పరివాహక ప్రాంత ప్రజలందరూ కలిసి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అధికారుల దృష్టి సారించి మూసీ నదిని కాపాడాలని లేనిపక్షంలో పర్యావరణానికి పెను ప్రమాదం వాటిల్లనున్నది అని హెచ్చరించారు.

# ధర్మానికి ప్రచారం కాదు.. ఆచారం ముఖ్యం

**-ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు**



కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 16): ధర్మంతో పోరాడే ప్రతీ ఒక్కరితో భగవంతుడు ఎల్లప్పుడు ఉంటాడని, ధర్మం బాగుండాలంటే ప్రచారం ముఖ్యం కాదని, ఆచారం ముఖ్యమని ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు అన్నారు. ఆదివారం కొడంగల్ పట్టణంలోని కేఎస్వీ ఫంక్షన్ హాల్ లో ఆధ్యాత్మిక ధార్మిక సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన ప్రవచనాలు చెప్పారు. ప్రతీ ఒక్కరిలో మార్పు రావాలని, మార్పుతోనే దేశం బాగుపడుతుందని అన్నారు. అనంతరం దయానందగిరి స్వామి ప్రజలను ఉద్దేశించి ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక ధార్మిక సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 16) : ఆధ్యాత్మికత తో నే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాన్ని పూజారుల సమక్షంలో వేదమంత్రొచ్చనల మధ్య నిర్వహించారు. అనంతరం స్వామివారికి ఎమ్మెల్యే దంపతులుప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు వెంకటరెడ్డి, రమణారెడ్డి, సురేందర్ రెడ్డి, మానయ్య, శ్రీనివాస్ రెడ్డి, విజయ్, జగన్, మల్లేష్, మహేష్, ప్రసాద్, కృష్ణ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్ గిరి ఆర్యవైశ్య సంఘం సేవలు వెలకట్టలేనివి డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 16) : సామాజిక సేవ కార్యక్రమాలలో హైదరాబాద్ లోని మల్కాజ్ గిరి ఆర్యవైశ్య సంఘం సేవలు వెలకట్టలేనివని డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు. ఆదివారం కార్తీక మాసాన్ని పురస్కరించుకొని మల్కాజ్ గిరి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో త్రిపురమేశ్వర, వీరభద్ర స్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ. మల్కాజ్ గిరి ఆర్యవైశ్య సంఘం విద్య, వైద్య పరంగా నిరుపేదలకు ఆదుకోవడంలో ముందు వరుసలో ఉందని అదేవిధంగా సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న పలు సామాజిక సేవలు వెలకట్టలేనివని ఆయన పేర్కొన్నారు. కేవలం ఆర్యవైశ్యులకే కాకుండా వివిధ సామాజిక వర్గాల వారికి సంఘం తోడ్పాటు అందిస్తూ సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మల్కాజ్ గిరి అధ్యక్షుడు పాత శ్రీనివాస్ గుప్తా, కార్యదర్శి అల్లంపల్లి సురేష్ గుప్తా, ట్రెజరర్ డి వై ఎస్ గుప్తా, ఆనంద్, జ్ఞానేశ్వర్, మహిళా సంఘం అధ్యక్షురాలు గీతారాణి గుప్తా, కార్యదర్శి శారద గుప్తా, ట్రెజరర్ ఉమామహేశ్వర గుప్తా, నిర్మల గుప్తా, స్రవంతి గుప్తా తదితరు పాల్గొన్నారు.

# కాపుల ఐక్యతకు అద్దం కీసరలో వనభోజన మహోత్సవం

**వేలాది కుటుంబాలతో 26వ వార్షిక వేడుక వైభవం**

కీసర, మేజర్ న్యూస్(నవంబర్,16): కాపు సమాజ ఐక్యతను చాటిచెప్పుతూ కీసర ఓఆర్ఆర్ సమీపంలో ఆదివారం నిర్వహించిన 26వ వనభోజన మహోత్సవం ఘనంగా సాగింది. ఉదయం నుంచే కుటుంబ సమేతంగా తరలివచ్చిన వేలాది మంది పాల్గొనడంతో వేడుక ఉత్సాహభరితంగా మారింది.

ముఖ్య అతిథిగా హాజరైన బొండాడ గ్రూప్ చైర్మన్ బొండాడ రాఘవేంద్ర రావు మాట్లాడుతూ,. కాపులు విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాలలో పరస్పర సహకారంతో మరింతగా ఎదగాలని సూచించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న రాచ కొండ అదనపు డీసీపీ వెంకటరమణ కూడా సమాజ ఏకతే బలం అని వ్యాఖ్యానించారు. పిల్లల ఆటపాటలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకకు మరింత రసను జోడించాయి. కాపు పెద్దలను ఘనంగా సన్మానించి గౌరవం తెలిపారు. రెండు దశాబ్దాలకుపైగా కాపు కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ వనభోజనాలు నిరంతరాయంగా సాగుతున్నాయంటే, సమాజం ఐక్యత ఎంత బలంగా ఉందో అర్థమవుతుందని పలువురు నేతలు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమ నిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికీ అధ్యక్షుడు జీ.వీ.ఎన్. రావు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నాగు, మాజీ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, రెడ్డి శ్రీనివాస్, మాజీ ప్రధాన కార్యదర్శులు కొత్తపల్లి రాంబాబు, పులి సత్యనారాయణ, దాసరి ప్రసాద్, కొల్లా రామారావు, కోసూరు రామ్మోహన్‌రావు, నానాజీ, గాదం శివ, ఉంగరాల నాయుడు, దొడ్డ అచ్చిబాబు, కొండేటి బాలకృష్ణ, దాసరి జయరాం తదితరులు హాజరయ్యారు. అలాగే రాష్ట్ర మున్నూరు కాపు సంఘం నాయకులు వేల్పుల శ్రీనివాస్, కీసర రామలింగేశ్వర స్వామి సంఘం అధ్యక్షుడు చిందం మహేందర్, కర్ర వెంకటేశ్వర్ రావు, పోతం చెట్టి వెంకటేశ్వర్లు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కేశంపేటలో హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు నిధులు మంజూరు

కేశంపేట, మేజర్‌న్యూస్ (నవంబర్ 16): కేశంపేట మండల కేంద్రంలో నూతనంగా హై మాస్ట్ లైట్ల ఏర్పాటుకు 2.50 లక్షల రూపాయలు మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ మంజూరు చేసినట్లు జిల్లా బీజేవైఎం అధికార ప్రతినిధి మల్తుంకార్ శివాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. హై మాస్ట్ లైట్లను తొందరలోనే ఏర్పాటు చేస్తామని తెలిపారు. నిధుల మంజూరి చేసిన ఎంపి అరుణకు మండల బీజేపీ నాయకులు, కేశంపేట గ్రామ ప్రజల తరపున శివాజీ కృతజ్ఞతలు తెలిపారు.

# నిజాంపేట మండల కేంద్రంలో బస్ స్టాండ్ కోసం 20 గుంటల భూమి దానం

## 35 సంవత్సరాల నుండి బస్టాండ్ మంజూరు చేయలేదు
## బస్టాండ్ కట్టించండి లేదా నా భూమి నేను వాపస్ తీసుకుంటాను



**రామాయంపేట మేజర్ న్యూస్**

గ్రామ ప్రజల కోరిక మేరకు ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నిజాంపేట నుండి ఇతర గ్రామాలకు వెళ్లాలంటే బస్టాండ్ లేక ఎంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని బస్టాండ్ ఆర్టీసీ అధికారులు కట్టించినట్లయితే ప్రయాణికుల ఇబ్బందులు దూరమవుతాయని చదువుకునే విద్యార్థులకు కూడా ఎంతో సులభంగా ఉంటుందనే దృష్టితోనే మెదక్ జిల్లా ఆర్టిసి అధికారులకు 20 గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం జరిగిందని మండల కేంద్రానికి చెందిన చిన్నపైడి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజాంపేట గ్రామస్తులకు రోడ్డుమీద నిలవడానికి నీడ లేక వర్షంలో తడుస్తూ ఎండలో నిలబడుతూ ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే దృష్టితో ఆర్టీసీ అధికారులకు నా యొక్క సొంత పట్టా భూమిని ఆర్టీసీ అధికారులకు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం జరిగిందని ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము కాని అధికారులు కానీ నిజాంపేట గ్రామంలో బస్టాండ్ కట్టించలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 35 సంవత్సరాల నుండి 20 గుంటల భూమి ఆర్టీసీ అధికారుల పేరు మీదనే ఉన్నదని 6 నెలల క్రితం బస్టాండ్ స్థలం చుట్టూ ప్రహరీ గోడ ఆర్టీసీ అధికారులు కట్టించడం జరిగిందని ఇప్పటివరకు బస్టాండ్ ఊసే ఎత్తడం లేదని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వము 10 సంవత్సరాలు కాలయాపన చేసింది కానీ ఎలాంటి చర్యలు చేపట్టలేదు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్నందున ఈ ప్రభుత్వంలోనైనా మండల కేంద్రంలో బస్టాండు మంజూరు చేసి కట్టించాలని లేనియెడల అట్టి స్థలాన్ని నేను తిరిగి స్వాధీనం చేసుకుంటానని అన్నారు.



# వాట్సాప్ లింక్ ఓపెన్ చేస్తే డబ్బులు మాయం

## ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన భారీ నష్టం

**తూప్రాన్ మేజర్ న్యూస్**

తూప్రాన్ మండలంలోని వెంకటాయపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కటికెల నర్సింలు సైబర్ మోసగాళ్ల బారిన పడి రూ. 24,100/- నష్టపోయిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నర్సింలు నవంబర్ 12వ తేదీ తన మొబైల్‌కు వచ్చిన ఒక వాట్సప్ గ్రూప్ "యూనో యాప్" సంబంధిత 205 లింక్ ను నమ్మి క్లిక్ చేసి ఆ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసినట్లు తెలిపారు. ఆ తరువాత తక్షణమే అతని బ్యాంక్ ఖాతా నుండి ?27,108/- రూపాయలు డెబిట్ అయ్యాయి. దాదాపు 25 నిమిషాల తరువాత మరో ?26,000/- డెబిట్ అయినట్టు %ాూ% మెసేజ్, అలాగే ?1,100/- డెబిట్ అయినట్టు మరో ఫేక్ మెసేజ్ రావడంతో ఫోన్ హ్యాక్ అయ్యిందని నర్సింలుకు అనుమానం వచ్చింది. వెంటనే ఆయన సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. మొత్తంగా ?24,100/- ను గుర్తు తెలియని మోసగాళ్లు కాజేశారని బాధితుడు తెలిపాడు. ఈ మేరకు తూప్రాన్ పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వక ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతోందని ఎస్ఐ శివానందం తెలిపారు.



# చలికాలంలో వాము ఆకుల ప్రయోజనాలు తెలిస్తే అస్సలు విడిచిపెట్టరు..!



వాము ఆకులో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్స్, ప్రోటీన్స్ తదితర ఖనిజాలు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. వాము ఆకు సీజనల్‌గా వచ్చే జలుబు, దగ్గు సమస్యలను దూరం చేస్తుంది. ఇది బరువు తగ్గించడంలో సహాయపడుతుంది. కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ ఆకు తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

ప్రకృతిలో మన ఆరోగ్యానికి మేలు చేసే ఔషధ మొక్కలు, మూలికలు అనేకం ఉన్నాయి. కానీ, మనం వాటిని పెద్దగా పట్టించుకోకుండా నిర్లక్షం చేస్తుంటాం. అలాంటి వాటిల్లో వాము ఆకు ఒకటి. ఈ ఆకు వల్ల కలిగే అద్భుత ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావని నిపుణులు చెబుతున్నారు. వాము ఆకులో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్స్, ప్రోటీన్స్ తదితర ఖనిజాలు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. వాము ఆకు సీజనల్‌గా వచ్చే జలుబు, దగ్గు సమస్యలను దూరం చేస్తుంది. ఇది బరువు తగ్గించడంలో సహాయపడుతుంది. కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ ఆకు తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది.వాము ఆకులో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్స్, ప్రోటీన్స్ తదితర ఖనిజాలు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. సీజనల్‌గా వచ్చే జలుబు, దగ్గు సమస్యలను దూరం చేస్తుంది. ఈ ఆకు తింటే జీవక్రియ సక్రమంగా జరుగుతుంది. ఈ ఆకుతో అధిక రక్తపోటు సైతం నియంత్రణలోకి వస్తుంది.ఇది బరువు తగ్గించడంలో సహాయపడుతుంది. కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ ఆకు తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది.ఐరన్ లోపంతో బాధపడుతున్నవారు వాము ఆకులని తింటే ఐరన్ పుష్కలంగా లభిస్తుంది. దీంతో రక్తహీనత దూరమవుతుంది. మహిళల్లో ఎదురయ్యే పీరియడ్స్ నొప్పిని తగ్గించటంలో కూడా వాము ఆకులు హెల్ప్ చేస్తాయని చెబుతున్నారు. వీటిని తింటే పీరియడ్స్ టైమ్‌లో వచ్చే నొప్పి తగ్గుతుందని అంటున్నారు. వాము ఆకుల్లో యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి నోటి ఆరోగ్యాన్ని మెరుగ్గా చేస్తాయి. వాము ఆకులని నమిలితే నోటిలోని బ్యాక్టీరియా కూడా తగ్గుతుంది. కావిటీస్, నోటి దుర్వాసన, ఇతర నోటి ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

కొవ్వును కొవ్వొత్తిలా కరిగించే బెండకాయనీళ్లు,30 రోజులు ఇలా వాడితే

వాము ఆకు కీళ్ల నొప్పులు, వాపులను తగ్గించడంలో సహాయపడుతుంది. రోజూ రెండు ఆకులు నమలడం వల్ల శరీరంలో మెటబాలిజం రేటు పెరుగుతుంది.ఈ ఆకులు తరచూగా తింటే శరీరం నుండి ట్యాక్సిన్స్ బయటికి వెళ్లిపోతాయి.. అందుకోసం వాము ఆకులని తేనె, వెనిగర్‌తో కలిపి తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు..దీంతో కిడ్నీల్లో రాళ్ళ సమస్య కూడా తగ్గుతుందని అంటున్నారు.. ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ని బ్యాలెన్స్ చేస్తాయి. వాము ఆకు కీళ్ల నొప్పులు, వాపులను తగ్గించడంలో సహాయపడుతుంది. రోజూ రెండు ఆకులు నమలడం వల్ల శరీరంలో మెటబాలిజం రేటు పెరుగుతుంది.

## కొల్చారంలో నవీన్ యాదవ్ గెలుపు సంబరాలు:

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్.....**

మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఇటీవల జరిగిన బై ఎలక్షన్లలో విజయం సాధించడంతో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు అనంతరం ఒకరికి ఒకరు స్వీట్ తినిపించుకొని జై కాంగ్రెస్ జై రేవంత్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు కొల్చారం మండలం పార్టీ సీనియర్ నాయకులు మరియు కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ బి ఆర్ఎస్ గవర్నమెంట్ లో 10 సంవత్సరాలు చేయలేని పని కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాలు చేస్తున్నటువంటి అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ గెలిపించాలని అన్నారు ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలన గుర్తు చేసుకున్నారు రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని చేస్తున్నటువంటి అభివృద్ధిని ప్రజలు గుర్తించి కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ ఇచ్చి గెలిపించారు



# నేటి నుండి సీసీఐ పత్తి కొనుగోలు తూకాలు నిలిపివేత

పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 16)ః భారత పత్తి సంస్థ (సీసీఐ)వారు పత్తి జిన్నింగ్ మిల్లుల్లో పత్తి కొనుగోలు విషయంలో విధించిన నిబంధనలను సడలించే వరకు ఈ నెల 17 నుండి పెద్దేముల్ మండలంలో సీసీఐ ద్వార పత్తి కొనుగోలు నిలిపి వేయడం జరుగుతుందని కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి ముక్రంఖాన్ అదివారం ఓ ప్రకటనలో తెలిపారు.కావుల కోటపల్లి వ్యవసాయ మార్కెట్ పరిదిలోని పత్తి రైతు లందరు ఇట్టి విషయం గమనించి సోమవారం నుండి జిన్నింగ్ మిల్లులకు పత్తులను తీసుకరావద్దని తెలియచేశారు.సీసీఐకి పత్తి విక్రయాలు చేసే రైతులు తమ యొక్క స్లాట్ బుకింగ్ ఉన్నా జిన్నింగ్ మిల్లులకు తీసుకావద్దని రైతులను కోరారు.పత్తి కొనుగోళ్ల విషయంలో తదుపది ఆదేశాలు వచ్చె వరకు రైతులు పత్తిని అమ్మకానికి తీసుకరావద్దన్నారు.



# యథేచ్ఛగా దళారుల దందా

## తేమ పేరుతో కొర్రీలు..గత్యంతరం లేక ప్రైవేట్‌లో విక్రయాలు



కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 16): పత్తి సీజన్ వచ్చిందంటే చాలూ గ్రామాల్లో దళారుల దందా జోరుగా కొనసాగుతుంది. పత్తికి ప్రభుత్వం కనీస మద్దతు ధర ప్రకటించినప్పటికీ కొంత మందికి మాత్రమే లభించగా మిగతా రైతులు ప్రైవేట్‌లో తక్కువ ధరకు విక్రయించుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఎండనక, వాననక ఆరు గాలం కష్టించి పండించిన పత్తి రైతులకు చివరికి కన్నీళ్లే మిగులిస్తుంది. ప్రతీ సంవత్సరం ఏదో విధంగా రైతులు నష్టపోతూనే ఉన్నారు. సీసీఐ (కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా) తేమ పేరుతో కొర్రీలు పెట్టడంతో గత్యంతరం లేక రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. పత్తి తీతకు కూలీల ఖర్చు, సాగుకు తెచ్చిన అప్పులు చెల్లించాల్సి ఉండటంతో పత్తిని నిల్వ చేసుకోలేక ప్రైవేట్ వ్యాపారులకు విక్రయిస్తున్నారు. ఇదే అదునుగా భావించిన దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

దిగుబడి అంతంత మాత్రమే

పత్తి పంట సాగుకు ఎకరాకు రూ.40వేల వరకు పెట్టుబడి పెట్టినట్లు రైతులు చెబుతున్నారు. ఎకరాకు 10 నుంచి 15 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా అకాల వర్షాలతో పంట దెబ్బతినడంతో 8 క్వింటాళ్లు కూడా దిగుబడి రాకపోవడంతో పెట్టుబడి రాని పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు. కూలీలకు డబ్బులు చెల్లించాల్సి ఉండటంతో చేతికొచ్చిన పంటను తక్కువ ధరకు విక్రయించుకోవాల్సి వస్తుందని చెబుతున్నారు. ఇటీవలే కొడంగల్ మండలంలో పత్తి కొనుగోలుకు సీసీఐ అధికారులు ఓ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

'ప్రైవేట్'లో పత్తి కొనుగోలు

కొడంగల్ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో ప్రైవేట్ వ్యాపారులు యథేచ్ఛగా పత్తి కొనుగోళ్లు చేస్తున్నారు. అధికారులు గుర్తించి ప్రైవేట్ దందాను అరికట్టాల్సిన అవసరం ఉంది. సీసీఐ అధికారులు 8 నుంచి 12 శాతం తేమ ఉంటేనే మార్కెట్‌లో పత్తిని కొనుగోలు చేయడంతో ప్రైవేట్ వ్యాపారులు రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వెలువడుతున్నాయి. మద్దతు ధర క్వింటాలుకు రూ.8,100 ఉండగా.. ప్రైవేట్‌లో క్వింటాలు రూ.6,500 నుంచి రూ.7,100 వరకు కొనుగోలు చేస్తున్నారు. వర్షాల కారణంగా పత్తి దిగుబడి, నాణ్యత తగ్గిపోవడంతో ప్రభుత్వం సీసీఐ నిబంధనలను సడలించి కొర్రీలు లేకుండా మద్దతు ధరతో పత్తిని కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

# ఎంపిడీవోలకు వాహన సదుపాయం కల్పించాలి

- పెండింగ్‌లో ఉన్న వాహన బిల్లులను వెంటనే విడుదల చేయాలి
- అర్హులైన ఎంపిడీవోలకు డీపీసీ ద్వారా డిప్యూటీ సీఈవోలుగా ప్రమోషన్ కల్పించాలి
- ఎంపీడీవోల సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షురాలు పద్మావతి



మాట్లాడుతున్న ఎంపీడీవోల సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షురాలు పద్మావతి

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 16) : ప్రభుత్వాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేస్తున్న ఎంపిడీవోలకు వాహన సదుపాయం కల్పించాలని ఎంపీడీవోల సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షురాలు పద్మావతి డిమాండ్ చేశారు. తెలంగాణ మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని టీజీవో భవన్‌లో ఆదివారం నిర్వహించారు. రాష్ట్ర సంఘం బాధ్యులు, జిల్లా అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు హాజరై పలు అంశాలను ఏకగ్రీవంగా తీర్మాణించారు. ఎంపీడీవోలకు వాహన సదుపాయం లేనందున ఇబ్బందులు పడుతున్నట్లు, పెండింగ్‌లో ఉన్న వాహన బిల్లులను వెంటనే విడుదల చేయాలని తీర్మాణించారు. అర్హులైన ఎంపిడీవోలకు డీపీసీ ద్వారా డిప్యూటీ సీఈవోలుగా ప్రమోషన్ కల్పించాలని కోరారు. సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల నోటిఫికేషన్ ఏకకాలంలో విడుదల చేయడం వల్ల ఎన్నికల నిర్వహణ ఇబ్బందిగా మారిందని, ఒక ఎన్నిక తర్వాత మరో ఎన్నిక నిర్వహించాలని, కనీసం సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలు 15 రోజులు సమయాన్ని ఇవ్వాలని కోరారు. మండల పరిషత్ నిర్వహణ కోసం నిధులు విడుదల చేయాలని, తలసరి గ్రాంట్, సినరేజ్ చార్జీలు, స్టాంప్ డ్యూటీ విడుదల చేయాలని సమావేశంలో తీర్మాణించారు. ఈ సమావేశంలో ఎంపిడీవోల సెంట్రల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం. మోహన్, అసోసియేట్ అధ్యక్షుడు గంగుల సంతోష్‌కుమార్, రాష్ట్ర బాధ్యులు చిరంజీవి, శ్రీనివాస్, కె. రామకృష్ణ, యాదగిరి, రాజేశ్వర్, శ్రీనివాస్‌రెడ్డి, ఆర్. రామకృష్ణ, కథలప్ప, విజయ్, వేణుగోపాల్‌రావు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో ప్రతి లబ్దిదారునికి పథకాలు

-ఎమ్మెల్యే కాలె యాదయ్య





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 16)ః ప్రజాప్రభుత్వంలో ప్రతి లబ్దిదారునికి పథకాలు అందుతాయని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల మండలం తల్లారం గ్రామంలో బొర్ర స్వాతి, బందయ్యకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు నిర్మించడంతో ఆదివారం ఎమ్మెల్యే కాలె యాదయ్య ఇళ్లు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... పేద ప్రజల సొంతింటి కల ప్రజాప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందన్నారు. నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరికి సొంతిల్లు ఒక భరోసా అని, మనకంట సొంతిల్లు ఉంటే ఆ నీడన కారం, రొట్టె తిన్నా కూడా తృప్తిగా ఉంటుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల, ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంగలి పాండు, మాజీ సర్పంచులు దావల్గారి గోపాల్‌రెడ్డి, ఎండీ జహంగీర్, పడాల ప్రభాకర్, సోషల్ మీడియా ఇంచార్జీ తల్లారం మాణిక్యం, నాయకులు బి.రమేష్, ఎం.సురేష్, అజూస్ ఖాన్, బి.నర్సింలు, బి.శ్రీనివాస్,గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా అలోసియస్ డిసౌజా పుట్టిన రోజు వేడుకలు



మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 16) ః బంజారాహిల్స్‌లో బిఆర్ఎస్ పార్టీ సభ్యులు అలోసియస్ డిసౌజా జన్మదినం సందర్భంగా జేమ్స్, బాలాజీ, శ్రీనివాస్ రెడ్డి, శివ పాల్గొని కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.